ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, జూన్ 14, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- III నంబరు -- 5

శక సంవత్సరం – 1935, జ్యేష్ఠం – 24

**FRIDAY, THE 14th JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— III No. - 5**

**24 - Jyeshtha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి పి. శివదీక్ష |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశపు రెండవ సమావేశము : ఐదవ రోజు)**

**శుక్రవారం, జూన్ 14, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా కార్యక్రమము
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)
4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు
5. సభా కార్యక్రమము
6. ప్రభుత్వ బిల్లులు
    1. 2013, ఆంధ్రప్రదేశ్ ప్రజాభద్రత (చర్యల) అమలు బిల్లు
    2. 2013, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)


-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## శుక్రవారం, జూన్ 14, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

**మిస్టర్ స్పీకర్ ః ఈనాటి వాయిదా తీర్మానాలు ః**

(1) తెలంగాణ వాదుల బైండోవర్ అరెస్టుల గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు మరియు ఇతరులు, శ్రీ గుండా మల్లేషు గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(2) ఇందిరా క్రాంతి పథం ఉద్యోగుల సమస్యల గురించి శ్రీ జి. బాబూరావు గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(3) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఎండ్ల లక్ష్మీ నారాయణ గారు మరియు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

ఈనాటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించడమైనది. దయచేసి సభ్యులందరు సహకరిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని మనం జరుపుకోవచ్చు, దయచేసి సహకరించండి.

(టిఆర్‌యస్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, శ్రీ టి. హరీశ్ రావు మరియు ఇతర టిఆర్‌యస్ సభ్యులు 'పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం', 'ఉరికొయ్యలు చేశారు, ఉద్యమాన్ని ఆపలేరు' అని వ్రాసి ఉన్న నల్ల చొక్కాలను ధరించి తమ నిరసను వ్యక్తం చేశారు)

("తెలంగాణా మంత్రులారా, ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి", "ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే, అనే కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు తెలంగాణపై నోరు విప్పాలి", "విద్యార్థులు బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా....... నీకు చలనం లేదా? ", "అణచివేత, సాచివేత, దాటవేత ఇవేనా మీ మూడు రంగుల విధానం", "తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది" అని వ్రాసివున్న ప్లకార్డులను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ, పోడియం వద్దకు చేరి టిఆర్‌యస్ సభ్యులు శ్రీ టి. హరీశ్ రావు మరియు ఇతర టిఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణ, జై జై తెలంగాణ' అంటూ అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు)

దయచేసి సహకరించండి. Let us move into the Question Hour.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు "పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టాలి" అని వ్రాసివున్న ప్లకార్డులను అధ్యక్ష స్థానం వైపు

ప్రదర్శిస్తూ, పోడియం వద్దకు చేరుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే బిల్లు పెట్టాలని నినాదాలు చేశారు.)

దయచేసి సహకరించండి, అందరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

('అక్రమ అరెస్టులను నిలిపివేయాలి', 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం', 'అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి', అని టిఆర్‌యస్ సభ్యులు నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కలిగించారు)

I request the Members to please go back to your seats.

The House is adjourned for half-an-hour.

(The House then adjourned for half-an-hour at 9.05 a.m.)

ఉ.10.00

(విరామానంతరం సభ తిరిగి ఉ. 10.03 ని.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోఉన్నారు)

***

## సభా కార్యక్రమము

(అప్పటికే స్పీకర్ పోడియం వద్ద బైఠాయించిన తెలంగాణ టిడిపి ఫోరం సభ్యులు 'పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టాలి' అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'జై తెలంగాణ – జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

MR.SPEAKER All the questions are deemed to have been answered (71 (6097), 72 (6378), 73 (6278), 74 (5821), 75 (6142), 76 (6198), 77 (6126), 78 (6341), 79 (6241) & 80 (6372) ). Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

**Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2011.2012.**

"A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956.

**Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2011-2012.**

"A copy of the 12th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2011-2012, as required under section 617, 619 and 619-A of the Companies Act, 1956.

**Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2011-2012**

“A copy of the 12th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2011-2012, as required under Section 617, 619-A and 619-B of the Companies Act, 1956.

**<u>Annual Report of the Andhra Pradesh Power Development Company Limited for the year 2011-2012,</u>**

“A copy of the Annual Report of the Andhra Pradesh Power Development Company Limited for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956.

**<u>Annual Statement of Accounts of the Transmission Corportion of Andhra Pradesh Limited for the year 2011-2012.</u>**

“A copy of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2011-2012, as required under Section 619 (3) (b) of the Companies Act, 1956.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం, ప్రజాస్వామ్య రాజ్యమా, పోలీసుల రాజ్యమా' అంటూ నినాదాలు చేయసాగారు)

(పోడియం వద్దనున్న తెలంగాణ టిడిపి ఫోరం సభ్యులు 'ప్రభుత్వ నిరంకుశ వైఖరి – నశించాలి', 'పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును – ప్రవేశపెట్టాలి' అంటూ నినాదాలు చేయసాగారు)

సభ్యులు దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్రసమితి పార్టీ సభ్యులు 'జై తెలంగాణ – జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేయసాగారు)

సభ్యులు దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. అనేక అంశాలపైన, డిమాండ్స్‌పైన సభలో చర్చించుకోవచ్చు. I am urging all the members please go back to your seats.

(INTERRUPTIONS)

**The House is adjourned for Half-an-hour.**

**(The House then adjourned at 10-05 a.m. for Half-an Hour.)**

ఉ.10.30

(The House met at 10.36 of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

(As soon as the House met some of the Hon'ble Members rushed towards the Well of the House and began raising slogans.)

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు '' జై తెలంగాణ – జై జై తెలంగాణ" అంటూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేయసాగారు, తెలుగు దేశం సభ్యులు కూడా "పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టాలి" అనే ప్లకార్డ్స్ చేబూని పోడియం దగ్గర నినాదాలు చేశారు)

MR. SPEAKER: Please go back to your seats. There are Government Bills to be introduced.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2013, ఆంధ్రప్రదేశ్ ప్రజాభద్రత (చర్యల) అమలు బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI ANAM RAMA NARAYANA REDDY(MINISTER FOR FINANCE) (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Safety (Measures) Enforcement Bill, 2013."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Safety (Measures) Enforcement Bill, 2013."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2013, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI ANAM RAMA NARAYANA REDDY (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2013."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2013."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(SLOGANS)

MR. SPEAKER: I request the Hon'ble Members to resume their seats.

(SLOGANS)

MR. SPEAKER: The House is adjourned to meet at 9.00 A.M on 17.06.2013.

(The House then adjourned at 10.40 A.M to meet again at 9.00 A.M on Monday, the 17th June, 2013.)